మహాన్ న్యూస్

# సంక్షోభం ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండండి

బిబి ప్రజా శక్తి
మార్చ్ 25,2026 00:43

**మహాన్ న్యూస్ డెస్క్ న్యూస్**
ఫేసుబుకేమైలవాట్సాప్పట్విటెలిగ్రామ్ ప్రజలకు ప్రధాని మోడీ సూచన రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చొరవ తీసుకోవాలి ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో : పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యంలో దేశం కోవిడ్ కాలం నాటి సంక్షోభం వంటి దీర్ఘకాలిక సంక్షోభం వైపు పయనిస్తోందని, దానిని ఎదుర్కొనేందుకు పౌరులు సంపూర్ణంగా సిద్ధంగా ఉండాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. దేశంలోని ఘర్షణల వల్ల ఏర్పడిన సంక్షోభం గురించి మంగళవారం ఆయన రాజ్యసభలో మాట్లాడారు. 'ఇంధన సరఫరా గొలుసులలో అంతరాయం, ధరల పెరుగుదల సుదూర పరిణామాలకు దారి తీస్తాయి. యుద్ధం వల్ల కలిగే సంక్షోభం దీర్ఘకాలం కొనసాగుతుంది. ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నిస్తోంది. కోవిడ్-19 సంక్షోభాన్ని అధిగమించడానికి ఉన్నత స్థాయి బృందాలను ఏర్పాటు చేశారు. అదే విధంగా, యుద్ధకాల సంక్షోభాన్ని పరిష్కరించడానికి కూడా ఉన్నత స్థాయి బృందాలను ఏర్పాటు చేస్తారు. ఇంధనం, సరఫరా గొలుసులు, ఎరువుల పంపిణీ, ధరల పెరుగుదలను నియంత్రించడం వంటి అంశాలకు సంబంధించిన వ్యూహాలను ఈ బృందాలు రూపొందిస్తాయి. ఈ సంక్షోభాన్ని అధిగ మించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చొరవ తీసుకోవాలి. కష్టకాలంలో మాదిరిగానే, కార్మికులు, నిరుపేదలు ఎక్కువగా నష్టపోతారు. వారిని ఆదుకోవడానికి రాష్ట్రాలు సిద్ధంగా ఉండాలి. నల్లబజారు, నిల్వలను నివారించడానికి చర్యలు తీసుకోవాలి' అని తెలిపారు. హోర్ముజ్‌ను మూసివేయడం ఆమోదయోగ్యం కాదు పశ్చిమాసియాలో వీలైనంత త్వరగా ఉద్రిక్తతలను తగ్గించడానికి హర్ముజ్ జలసంధిని తెరవడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. 'మేము గల్ఫ్ దేశాల అధిపతులతో మాట్లాడుతున్నాం. ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికాతో సంప్రదింపులు జరుపు తున్నాం. దౌత్యపరమైన చర్చలతో ఈ ప్రాంతంలో శాంతి, ప్రశాంతతను నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. హర్ముజ్‌ను మూసివేయడం ఆమోదయోగ్యం కాదు. దాని గుండా వెళ్లే వాణిజ్య నౌకలపై దాడులు ఖండ నీయం. అదే విధంగా, ఇంధన సౌకర్యాలపై దాడు లను మేం వ్యతిరేకిస్తాం. సంఘర్షణ ప్రాంతాల్లోని భారతీయుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. 3,75,000 మంది భారతీ యులు సురక్షితంగా తిరిగొచ్చారు. 700 మంది వైద్య విద్యార్థులతో సహా 1,000 మంది ఇరాన్ నుంచి తిరిగొచ్చారు. భారతదేశంలో తగినంత ముడి చమురు నిల్వలు ఉన్నాయి' అని అన్నారు. దాడులను ఖండిస్తూ పార్లమెంటులో తీర్మానాలను ఆమోదించాలి : జాన్ బ్రిట్టాస్ పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో అక్కడి భారతీయుల భద్రత, పునరావాసం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ ప్రణాళికలు రూపొందించాలని సిపిఎం రాజ్యసభ నేత జాన్ బ్రిట్టాస్ డిమాండ్ చేశారు. 'పశ్చిమాసియాలో కోటి మంది



భారతీయులు ఉన్నారు. కేరళ జనాభాలో 10 శాతం మంది పశ్చిమాసియాలో నివసిస్తున్నారు. ఉద్రిక్తతల కారణంగా ఐదు లక్షల మంది భారతీయ విద్యార్థులు రాయాల్సిన సిబిఎస్ఇ పరీక్షలు వాయిదా పడ్డాయి. పశ్చిమాసియా నుంచి ప్రజలు పంపే డబ్బు దేశ ఆర్థిక పునాదికి ఆధారం. ఈ పరిస్థితుల్లో, గల్ఫ్ దేశాల నుంచి తిరిగొచ్చిన వారికి, రాబోతున్న వారికి సమగ్ర పునరావాస ప్యాకేజీని సిద్ధం చేయాలి' అని జాన్ బ్రిట్టాస్ డిమాండ్ చేశారు. అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న ఏకపక్ష, అనైతిక దురాక్రమణలపై ప్రధాన మంత్రి మౌనం వహించడాన్ని జాన్ బ్రిట్టాస్ విమర్శించారు. 2003లో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు, ఇరాక్‌పై యుద్ధాన్ని ఖండిస్తూ పార్లమెంటు ఉభయ సభలు తీర్మానాలు చేశాయి. ఈ ఉదాహరణను అనుసరించి, ప్రస్తుత దాడులను ఖండిస్తూ తీర్మానాలను ఆమోదించాలని పార్లమెంటు ఉభయ సభలకు జాన్ బ్రిట్టాస్ పిలుపునిచ్చారు.

# ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ సభలో ముఖ్య అతిథి చిరంజీవి గారి ప్రసంగం

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మార్చ్ 25** ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సమావేశంలో ప్రసంగిస్తున్న ముఖ్య అతిథి మాజీ ఐఏఎస్ మా బీసీ బిడ్డ మా నేత బిడ్డ మా చేనేత బిడ్డ చిరంజీవి గారి యొక్క ప్రసంగం మరియు చిరంజీవి గారు మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశంలో మన నేత కార్మికులు చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న చాలా సమస్యలు ఆ యొక్క సమావేశంలో చర్చించడం జరిగింది. మరియు ఆల్ ఇండియా వివర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సమావేశం తీర్మానించిన విషయం ఏమిటంటే మొదటి సమావేశం హైదరాబాదులో జరిగినది రెండవ సమావేశం కర్ణాటకలోని బెంగుళూరులో జరపడానికి ఏకగ్రీవంగా సభాధ్యక్షులు రమేష్ గారు తీర్మానించడం జరిగింది మరియు సభ్యులు అందరూ కూడా ఒకటే నినాదం ఒకటే మాట ఒకటే బాట ఒకటే బాణం మనందరం కూడా మన జాతిని మన నేతను మన చేనేతకు చేయూతనిచ్చి అందరిని కూడా తలుపు తట్టి లేపి నేసిన నేతకు గిట్టుబాటు ధర రాక నూలు ధరలు ఆకాశాన్నింటిన సమయంలో మరి అందులో భారీగా పెరిగిన జీఎస్టీతో నా జాతి బిడ్డలు నా నేత నా చేనేత బిడ్డలు వారి యొక్క కూతుళ్లకు పెళ్లిళ్లు చేయలేక చేసిన పెళ్లిళ్లకు అప్పులు తీర్చలేక ప్రతిరోజు ప్రతి దినము అనుదినము అనుక్షణం ప్రతిదినము ప్రతిక్షణం నా జాతి బిడ్డలు నా నేత బిడ్డలు నా చేనేత బిడ్డలు నా పద్మశాలి బిడ్డలు ఏదో ఒక ఊరిలో ఉరితాడుకు వేలాడుతున్నారు మరి వారి అందరిని కూడా మనం దృష్టిలో పెట్టుకొని ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని అటు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి చర్చించి మనకు రావలసిన నిధులను మనకు రావాల్సిన రాయితీలను చట్టపరంగా ముందుండి కొట్లాడి తెచ్చే నా బీసీ బిడ్డ నా అన్నా మాజీ ఐఏఎస్ చిరంజీవి గారు వారిపై పూర్తిగా నాకు నమ్మకం ఉన్నది కాబట్టి చెపుతా ఉన్నాను మరియు ఈ యొక్క సమావేశంలో పద్మశాలి బిడ్డలు నేత బిడ్డలు చేనేత బిడ్డలు అందరు కూడా పాల్గొనడం జరిగింది మరియు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ మహిళా అధ్యక్షురాలు పసులాది సబిత గారు మరియు ఆలిండియా వివర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మరియు ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి చోళ రాజేశ్వర్ మరియు గడ్డం వెంకన్న మరియు ఎర్ర మాద వెంకన్న మరియు మహారతులు పాల్గొని అందరు కూడా ముక్తకంఠంతో ఒకటే మాట ఒకటే మాట ఒకటే నినాదం మన చేనేతకు చేయూతనివ్వాలి మన నేత కార్మికులను మనమందరం కూడా వారిని తలుపు తట్టి వారికి మనము ధైర్యాన్నిచ్చి ముందుకు నడిపించాలని మాజీ



ఐఏఎస్ అన్నా చిరంజీవి గారికి నేను తెలియజేస్తా ఉన్నాను నేను కర్నాటి మనోహర్ మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు మరియు బిసి ఐఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ కర్నాటి మనోహర్ కష్టాలు ఎక్కడో కన్నీళ్లు ఎక్కడో కర్నాటి అక్కడ ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్ కేఎంఆర్ అంటేనే కర్నాటి మనోహర్ మహేశ్వరం, మనోహర్ అను నాలుగు పదములు, మన్కో హర్ కర్నే వాలా హోతా హై మనోహర్ దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్ గారూ

# గణేష్ శంకర్ విద్యార్థి వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ మీ కర్నాటి

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మార్చ్ 25** నేడు స్వర్గీయ గణేష్ శంకర్ విద్యార్థి వర్ధంతి సందర్భంగా మరొక్కసారి వీరికి నివాళు లు శ్రద్ధాంజలి ఘటిస్తూ వీరి యొక్క జననము, 26,10,1890, ఆరోజున జన్మించినారు వీరి యొక్క మరణం, 25,3,1931, ఆ రోజున మరణించిన ఒక భారతీయ పాత్రికేయుడు భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడు భారత జాతీయ ఉద్యమ కార్యకర్త ఇతను సహాయ నిరాకరణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించినారు స్వాతంత్రోద్యమం లో పాల్గొన్న విక్టర్ హోమ్ నవల ను వ్రాసినారు అతను అనువాదించినాడు ఇతను ముఖ్యంగా హిందీ వార్త పత్రిక ప్రతాప్ వ్యవస్థాపకంలో పాత్రికేయుడిగా సుపరిచితుడు వీరి మరణం కాన్పూర్ యునైటెడ్ ప్రోఫెన్సెస్ బ్రిటిష్ ఇండియా అప్పటికి వీరి యొక్క వయస్సు 40 సంవత్సరాలు మరణించిన నాటికి వృత్తి పాత్రికేయుడు క్రియాశీలక సంవత్సరాల 1891 నుండి- 1931 వరకు ఇతను ఫతేపూర్ జిల్లా హాత్గావ్ అనే గ్రామంలో జన్మించినాడు ఒక క్షత్రియ కుటుంబంలో జన్మించిన ఇతని తండ్రి జయనారాయణ మంగోలి అనే గ్రామంలో ఒక మాధ్యమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసేవాడు తన తండ్రి శిక్షణలో ప్రాథమిక విద్యను అభ్యసించినాడు తరువాత మంగోలి విదిశాలలో హైస్కూలు విద్యా చదివాడు పేదరికం వల్ల చదువును కొనసాగించలేక గుమస్తాగా ఉపాధ్యాయునిగా కాన్పూర్లో పనిచేశారు తన 16వ ఏట ఇతను తన మొదటి పుస్తకమును హమారే ఆత్మకథలు రచించాడు , 1909, జూన్ 4వ తేదీన ఇతనికి చంద్ర ప్రకాశత్వతతో వివాహం జరిగింది ఇతనికి ప్రజా జీవితం పట్ల జర్నలిస్టు పట్ల ఆసక్తి కలిగి ఉండి జాతి యోద్యమం పట్ల ఆకర్షితుడయ్యాడు విప్లవ భావాలను ప్రచారం చేస్తున్న కర్మయోగి స్వరాజ్య అనే హిందీ ఉర్దూ పత్రికలకు ఇతను పంపిణీ దారునిగా పనిచేస్తు క్రమేపి ఆ పత్రికలలో రచనలు చేయడం మొదలు పెట్టాడు ఆ క్రమంలోనే ఇతను విద్యార్థి అనే కులం పేరును పెట్టుకున్నాడు ఇతని ప్రతిభను చూసి పండిత్ మహావీర్ ప్రసాద్ 1911 లో ఇతడిని తన హిందీ సాహిత్య మాసపత్రిక సరస్వతిలో ఉపసంపాదకుడిగా చేర్చుకున్నారు అయితే ఇతనికి సాహిత్యం కంటే వర్తమాన విషయాలు రాజకీయాలలో ఉన్న ఆసక్తితో హిందీ రాజకీయ పత్రిక అభ్యుదయలో ఉపసంపాదకుడిగా చేరారు 1913లో ఇతడు కాన్పూర్ లో జరిగిన పాత్రికేయుల స్వాతంత్ర సమరయోధుడు గా తన జీవితాన్ని మలుచుకున్నాడు ప్రతాప్ అనే విప్లవాత్మక వార పత్రికను స్థాపించి అతను మరణించే వరకు 18 సంవత్సరాల పాటు నడిపారు పత్రిక అనతి కాలంలోనే అన్ని రకాల అణిచివేతలకు వ్యతిరేకంగా పోరాడే పత్రికగా గుర్తింపు పొందింది 1913లో 500 ప్రతులతో ప్రారంభమైన ఈ పత్రిక 1916 నాటికి 600 ప్రతులను ప్రచురించింది ఈ పత్రిక ద్వారా గణేష్ శంకర్ రాయబరేలి రైతుల పక్షాన కాన్పూర్ మిల్లు కార్మికుల పక్షాన నిలిచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడారు ఈ క్రమంలో ఇతను పలుమార్లు న్యాయస్థానాలలో అభియోగాలను ఎదుర్కొని భారీ జరిమానాలు చెల్లించినాడు పలుసార్లు జైలుకు వెళ్లి వచ్చినాడు 1989 నుండి భారత రాష్ట్రపతి ప్రతి ఏటా ఉత్తమ పాత్రికేయులకు గణేష్ శంకర్ విద్యార్థి స్మారక పురస్కారాలు ఇస్తున్నారు కాన్పూర్ లోని ఇతని పేరు మీద గణేష్ శంకర్ విద్యార్థి మెమోరియల్ మెడికల్ కాలేజీ అనే వైద్య కళాశాలను స్థాపించినారు గోరఖ్పూర్ నడిబొడ్డులోని కూడలి కి ఇతని పేరు తో గణేష్ చౌక్ అని పిలువబడును కాన్పూర్ లోని ఫూల్ బాగును గణేష్

గణేష్ శంకర్ విద్యార్థి



1940నాటి చిత్తరువు

విద్యార్థి గణేష్ శంకర్ విద్యార్థి ఇంటర్ కాలేజీ జి ఎస్ వి ఐ సి పేరుతో కాన్పూర్ లోని మహారాజ్ గ్రౌండ్లో విద్యాసంస్థలలో నెలకొల్పారు 2017 జులై 18న ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కాన్పూర్ విమానాశ్రయానికి గణేష్ శంకర్ విద్యార్థి విమానాశ్రయం అని నామకరణం చేసినారు ఇంత గొప్ప వీరునికి నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గం ఫ్యూచర్ సిటీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐ ఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ కర్నాటి మనోహర్ మరియు, కన్నీళ్లు ఎక్కడో కష్టాలు ఎక్కడో కర్నాటి అక్కడ, కె ఎమ్ ఆర్ అంటేనే కర్నాటి మనోహర్, ఏటీఎం అంటేనే ఎనీ టైమ్ మనోహర్ మనోహర్ అను నాలుగు పదములు, మన్కో హర్ కర్నే వాలా హోతా హై మనోహర్ దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్

## ఆలయ కమిటీల ఆహ్వాన పత్రికలు

- కూన శ్రీశైలం గౌడ్ కు( కాంగ్రెస్).



**మ హన్ న్యూస్ మార్చ్ 25 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కోన శ్రీశైలం గౌడ్ కు షాపూర్ నగర్ నివాసంలో శ్రీరామనవమి సందర్భంగా నియోజకవర్గంలోని రామాలయాలు, హనుమాన్ ఆలయాలలో నిర్వహించే సీతారాముల కళ్యాణం, శ్రీరామనవమి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరవ్వాలని, ఆహ్వాన పత్రికలను పలు ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు శ్రీశైలం గౌడ్ కు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామోజు హరగోపాల్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూన్న కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మార్చ్ 25** నేడు శ్రీరామోజు హరగోపాల్ గారి జన్మదిన సందర్భంగా అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేస్తూ మీ కర్నాటి తెలంగాణకు చెందిన ప్రముఖ కవి రచయిత ఉపాధ్యాయుడు చరిత్ర పరిశోధకుడు 2022లో తెలంగాణ భాష దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నుండి కాళోజి పురస్కారాన్ని




శ్రీరామోజు హరగోపాల్

అందుకున్నారు వీరి యొక్క జననం హరిగోపాల్ గారి యొక్క జననం, 25,3,1957, లో వారి యొక్క వయస్సు 68 సంవత్సరం ఆలేరు భువనగిరి యాదాద్రి తెలంగాణ లో జన్మించినారు నివాస ప్రాంతం హైదరాబాద్ తెలంగాణ వృత్తి అధ్యాపకుడు ప్రసిద్ధి కవి రచయిత చరిత్ర పరిశోధకుడు భార్య పద్మావతి సంతానం నీలిమ సుధీర్ కుమార్ శ్రీ హర్ష శరత్ భాను తండ్రి విశ్వనాథం తల్లి వరలక్ష్మి వీరి యొక్క జననం శ్రీ రామోజు హర గోపాల్ 1957 మార్చి 25 రోజున విశ్వనాథం వరలక్ష్మీ దంపతులకు జన్మించినాడు ఆలేరు పట్టణంలోని పోచమ్మ వాడలో ఇతను జన్మించినారు ఎంఏ తెలుగు ఎంఈడి చదివినాడు ఉన్నత పాఠశాలలో ఎస్జీటీ గ్రేటు తెలుగు పండిట్ స్కూల్ అసిస్టెంట్ తెలుగు సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయునిగా పని చేసినాడు 2013లో పదవీ విరమణ చేశాడు ఉపాధ్యాయ ఉద్యమాలలో కీలకంగా పని చేసినారు పదవీ విరమణ తరువాత జాగృతి చరిత్ర విభాగంలో పని చేసినాడు అతనితో కలిసి వచ్చిన మిత్రులు మార్గదర్శకులతో కలిసి కొత్త తెలంగాణ చరిత్ర బృందాన్ని ఏర్పాటు చేసి ఆ బృందానికి కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహిస్తూ తెలంగాణ అంతట పర్యటిస్తూ తెలంగాణ చరిత్రను అధ్యయనం చేస్తున్నాడు ఆదిమానవ సంస్కృతి నాగరికతలు గ్రామాల చరిత్ర శాసనం పరిష్కరణ స్థానిక చరిత్రల గురించి అన్వేషణ చేస్తున్నాడు సొంత ఊరు ఆలేరు చరిత్రను అధ్యయనం చేసి ఆలేటి కంపణం పుస్తకాన్ని దక్కన్ పీఠభూమిలోని పురావస్తు శాఖ వారసత్వం శాసనాలపై తాను రాసిన రచనలతో తెలంగాణ చరిత్ర తొవ్వల్లో మన గత చరిత్ర యొక్క నిధి పుస్తకం అనే సంకలనాన్ని వెలువరించినారు పురస్కారాలు కవిత తపస్వి పరిశోధకునిగా పలు అవార్డులు అందుకున్నాడు 2022 తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రస్థాయి కాళోజి సాహిత పురస్కారం రవీంద్రభారతిలో అందించినారు 2022 సెప్టెంబర్ 9న వీరికి అందించడం జరిగింది 2017 జయశంకర్ అవార్డు లభించింది 2016 కేవీల్ నరసింహ రావు సాహితీ అవార్డు 2017 సామల సదాశివ రాష్ట్ర స్థాయి అవార్డు పాలమూరు సాహిత్య అవార్డు భారతీయ దళిత సాహిత్య అవార్డు అకాడమీ 2023లో డిఎన్ శాస్త్రి అవార్డు లభించింది ఇన్ని అవార్డులు పొందిన వీరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కో కన్వీనర్ కర్నాటి మనోహర్ మరియు కన్నీళ్లు ఎక్కడో కష్టాలు ఎక్కడో కర్నాటి అక్కడ, కె ఎమ్ ఆర్ అంటేనే కర్నాటి మనోహర్, ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్ మనోహర్ అను నాలుగు పదములు, మన్కో హర్ కర్నే వాలా హోతా హై మనోహర్, దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్

## పెండ్లి కూతురు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కొలను హనుమంత రెడ్డి.

**మ హన్ న్యూస్ మార్చ్ 25 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** జూబ్లీహిల్స్ ఎంపీ, ఎమ్మెల్యే కాలనీవాసులు కె ఎస్ రావు గారి కుమార్తె వివాహం సందర్భంగా పెండ్లి కూతురు కార్యక్రమంలో పాల్గొని



ఆశీర్వదించిన కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి..

## ఎవరో ఎందుకు? నువ్వే పోటీ చెయ్!

-మొదటిపేజీ తరువాయి

ఓటు వేసేందుకు రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం సిద్ధంగా లేదని దుయ్యబట్టారు. శాసనసభ లాబీలోని ప్రతిపక్ష నేత కార్యాలయంలో హరీశ్‌రావు బుధవారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మాజీ మంత్రి జీవన్‌రెడ్డి రాజీనామా, బీఆర్ఎస్‌లో చేరికకు సంబంధించి స్పందిస్తూ 'వేచి చూడండి.. కొన్ని చెప్తే బాగుండవు.. చూస్తేనే బాగుంటాయి'అని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. 'అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లను స్వాగతిస్తాం. మహిళా రిజర్వేషన్లపై గతంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసింది. దక్షిణాది రాష్ట్రాలపై ఉత్తరాదికి ఎప్పుడూ చిన్నచూపే ఉంటుంది. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పాటించి, ప్రగతి దిశగా పనిచేస్తూ నష్టపోతున్నాయి'అని హరీశ్‌రావు చెప్పారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే ప్రైవేటు మెంబర్ బిల్లుపై స్పీకర్‌ను మరోమారు కలుస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో చర్చించేందుకు తాము 15 అంశాలు ప్రతిపాదించినా ఒక్కటీ పరిగణనలోకి తీసుకోలేదని మండిపడ్డారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551